# తాగునీటి కష్టాలు

● డోంగర్‌గాంలో అడుగంటిన భూగర్భ జలాలు

భీంజితండా నుంచి నీటిని తీసుకోస్తున్న డోంగర్‌గాం ప్రజలు

ఇంద్రవెల్లి, జూన్ 19 : డోంగర్‌గాం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఆదివాసులను తాగునీటి కష్టాలు తీవ్రంగా పిడిస్తున్నాయి. గ్రామానికి మిషన్ భగీరథ పథకం నీరు రాకపోవడంతో గ్రామంలోని 110 కుటుంబాలు తాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అడుగంటిన చేతి పంపు ద్వారా బిందెడు తాగునీటిని సేకరించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎడ్లబండ్లపై డ్రమ్ములు ఏర్పాటు చేసుకుని భీంజితండా గ్రామం నుంచి తాగునీటిని తీసుకొచ్చుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయ పనులు పక్కన బెట్టి భీంజితండా గ్రామానికి వెళ్లి తాగునీరు తీసుకోరావడానికి చాలా సమయం పడుతున్నదని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి తాగునీటి సమస్యలను పరిష్కరించి మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిని సరఫరా చేయాలని వేడుకుంటున్నారు. లేనియేడల గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధి నివారణ

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా

ఎదులాపురం, జూన్ 19 : గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన ఉంటే నివారణ సాధ్యమవుతుందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినోత్సవం సందర్భంగా జాతీయ సికిల్ సెల్ అనిమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆడిటోరియంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రాజర్షి షా, సికిల్ సెల్ విభాగం రాష్ట్ర ఏడీ అమర్ సింగ్ నాయక్ హాజరయ్యారు. వారికి పూలమాలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వారు ఎలాంటి అందోళన, భయపడాల్సిన అసరం లేదన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. సికిల్ సెల్‌తో బాధపడుతున్న వారికి త్వరలోనే సరదారం ద్వారా సర్టిఫికెట్‌ను అందజేసి వారికి ప్రతి నెల పింఛన్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తుచేశారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణంలో సికిల్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అనంతరం సికిల్ సెల్ విభాగం రాష్ట్ర ఏడీ అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధిని 2047నాటికి పూర్తిగా తొలగించాలని లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో ఆదిలాబాద్ ఉందన్నారు. అనంతరం ముఖ్యఅతిథులు కరపత్రాలు, జనిటిక్ కార్డులు విడుదల చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, గిరిజన శాఖ డీడీ దిలీప్ కుమార్, డీఐవో వైసీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, గిరిజన శాఖ ప్రోగ్రాం ప్రత్యేకాధికారి డీవీవీ మోహన్, రాష్ట్ర ప్రోగ్రాం ప్రత్యేకాధికారి ప్రభాకర్ రెడ్డి, సికిల్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ మెట్‌పెల్లి వార్ శ్రీధర్, డీఎల్‌వో డాక్టర్ గజానన్, ఎన్‌హెచ్‌ఎం డీపీఎం అనిల్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వైద్యవిద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

నిర్ధారణ పరీక్షల తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, సికిల్ సెల్ విభాగం రాష్ట్ర ఏడీ అమర్ సింగ్ నాయక్

## కవ్వాల్ అడవుల్లో అరుదైన కప్ప

కప్ప అడుగులను గుర్తిస్తున్న అటవీ అధికారులు, అరుదైన కప్ప

కడెం, జూన్ 19 : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ రేంజ్ పెద్దవాగు పరిసరాల్లో అటవీ అధికారులు అరుదైన జాతిరకం కప్పను గుర్తించారు. కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో డీఆర్వో ప్రకాశ్, ఎఫ్‌బీవో ప్రసాద్‌లు గస్తీ తిరుగున్న సమయంలో ఒక కప్ప కనిపించడంతో దానిని ఫొటోలు తీసి గమనించారు. అయితే ఇది ఇండియన్ పెయింటెడ్ ఫ్రాగ్, శ్రీలంక బుల్ ఫ్రాగ్ పేర్లతో పిలిచే ఈ కప్ప చాలా తక్కువ ప్రాంతాల్లో కనిపిస్తుందని అధికారులు పేర్కొన్నారు. కలొలా పుల్క్రా అని కూడా పిలువబడే ఇండియన్ పెయింటెడ్ ఫ్రాగ్ మైక్రో హైలిడే కుటుంబంలో భాగమైన ఒక చిన్న ప్రత్యేకమైన ఉభయచరమని అన్నారు. ఈ జాతి దాని అద్భుతమైన రూపానికి ప్రసిద్ధి చెందిందని, దాని మృదువైన గుండ్రని శరీరం, విలక్షణమైన రంగులతో తరుచుగా గోధుమ, నారింజ లేదా పసుపు వంటి ప్రకాశవంతమైన రంగుల్లోకి మారుతుందని గుర్తించినట్లు తెలిపారు. ఈ కప్పలు సాధారణంగా అడవుల నుంచి వ్యవసాయ భూముల వరకు వివిధ రకాల ఆవాసాలలో కనిపిస్తాయని, చెరువులు, కుంటలు నీటి వనరుల వద్ద కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ అరుదైన కప్పలకు కవ్వాల్ టైగర్ రిజర్వు అరుదైన ప్రాంతమని, వీటిని రాత్రి పూట గుర్తించడం సాధ్యపడుతుందని, పగలు గుర్తించడం కష్టమేనని తెలిపారు. ఈ కప్పలు వాటి ఆహారం కోసం వాటి జిగట నాలుకను ఉపయోగించి కీటకాలను పట్టుకుని తింటాయి. ఇవి కీటకాల జనాభాను నియంత్రించడం, అవి పెద్ద జంతువులకు ఆహారంగా పని చేయడం ద్వారా పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జీవ వైవిధ్యం ఉన్న చోటనే ఇవి జీవిస్తాయని, మొదటిసారి కవ్వాల్ టైగర్ రిజర్వులోని కడెం అటవీ ప్రాంతంలో వీటిని గుర్తించి, విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు డీఆర్వో ప్రకాశ్ తెలిపారు.

## ఎమ్మెల్యేకు వినతి

భైంసాటౌన్, జూన్ 19: మండలంలోని పెండ్‌పల్లి గ్రామ వీడీసీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి రోడ్డు బాగు చేయాలని వినతి పత్రం అందజేశారు. పెండ్‌పల్లి నుంచి వానల్‌పాడ్ వరకు రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## అనుమతులు లేకుంటే కఠిన చర్యలు

నిర్మల్ అర్బన్, జూన్ 19 : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గనుల శాఖ రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆనంద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ కాలనీలో జాతీయ రహదారి పక్కన విక్రయానికి ఉంచిన ఇసుక లారీలను తనిఖీ చేశారు. ఇసుక వాహనాలకు సంబంధించిన వే బిల్లులను పరిశీలించారు. పరిమితికి మించి వాహనాల్లో ఇసుక తీసుకురావద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఇసుక తరలింపునకు అనుమతులు తప్పని సరి అని అన్నారు.

## పట్టణ సీఐకి సన్మానం

సీఐని సన్మానిస్తున్న కౌన్సిలర్లు

నిర్మల్ అర్బన్, జూన్ 19 : నిర్మల్ పట్టణ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్‌ను బుధవారం పట్టణానికి చెందిన పలువురు కౌన్సిలర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అపర్ణ ప్రదీప్, నరహరి, చైతన్య, పోశెట్టి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

I,**MAHOMOOD** (Old Name) S/o .SHAIK MOHAMMAD RASUL R/o.H.No.10-95/6,Main Road, Indervelly,Dist. Adilabad.is here by declare that, Hence forth be known as **"SHAIK MAHMOOD"** as per my all related Identification Proofs Hence Declared.

**CHANGE OF NAME**

I,**MOHAMMED NAJUMUDDIN** (Old Name) S/o .NAYEEMUDDIN ,R/o. H.No .4-4-549,Bhuktapur,Adilabad .is here by declare that, Hence forth be known as **"MOHAMMED NAJMUDDIN"**(New Name) as per all related Documents ,Holding PASS PORT No. **A 2620205.** Dt: 15-01-1997 Valid Up To 14-01-2007, Issued At Hyderabad, Hence Declared.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# ఆర్ఎంపీలకు ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మద్దతు

సచివాలయంలో ఆర్ఎంపీలతో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జూన్ 19 : ఆర్ఎంపీలపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ దాడులు, అరెస్టులను ఖండిస్తూ తెలంగాణ సచివాలయం వద్ద రాష్ట్ర ఆర్ఎంపీలు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీలు పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా దాడులు, అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేని విధంగా ఆర్ఎంపీలపై దాడు లు, అరెస్టులు ఈ ఆరు నెలల్లో జరగడం సిగ్గు చేటు అని అన్నారు. ఆర్ఎంపీలపై జరుగుతున్న కుట్రలపై పోరాడేందుకు బీఆర్ఎస్ ముందుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ దాడులు, అరెస్టులు ఆపాలని డిమాండ్ చేశారు.

## బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

నిర్మల్ అర్బన్, జూన్ 19 : ఎస్పీ ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన 31 సెల్‌ఫోన్లను నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధితులకు ఇన్‌స్పెక్టర్ గోపినాథ్, ఖానాపూర్ సీఐ సైదారావు చేతుల మీదుగా అందజేశారు. ఐటీకోర్ విభాగం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నర్సాపూర్(జీ), జూన్ 19: మండలంలోని గుండంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్‌లోని బుధవార్‌పేట్‌కు చెందిన అద్దెకార్ క్రాంతికుమార్ (30) శ్రీకృష్ణ న్యూరో దవాఖానలో పీఆర్ఓగా పని చేస్తున్నాడు. ఉదయం నిర్మల్ నుంచి భైంసా వైపు తన బైక్‌పై వెళ్తుండగా గుండంపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న తానూర్‌కు చెందిన రవికుమార్ ఆటోను ఢీ కొట్టడంతో క్రాంతి కుమార్ తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మేనల్లుడు బత్తుల నరేశ్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

## అక్రిడిటేషన్ కార్డు గడువు పొడిగింపు

ఎదులాపురం, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు పొడిగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీ వరకు గడువు ముగియనున్న నేపథ్యంలో జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2024 వరకు గడువు పొడిగించడం జరిగిందని కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్‌లు అసౌకర్యం కలగకుండా మూడు నెలల గడువు పెంచినందుకు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

## నేటి నుంచి వెబ్ కౌన్సెలింగ్

నిర్మల్ అర్బన్, జూన్ 19 : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ ఇంజినీరింగ్ డిప్లమా కోర్సుల్లో అడ్మిషన్ల కొరకు ఆన్‌లైన్ వెబ్ కౌన్సెలింగ్ గురువారం నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని నిర్మల్ పాల్‌టెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అన్న పూర్ణ తెలిపారు. పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు జరిగే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని పేర్కొన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత కళాశాలలో సీటు కొరకై ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్ పెట్టడానికి కౌన్సెలింగ్ కేంద్రంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఇంద్రవెల్లి, జూన్ 19 : ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతిగూడకు చెందిన మాజీ సర్పంచ్ గోడం నాగోరావ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ పరామర్శించారు. ఆమె వెంట మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్ రావ్, జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతీశ్, నాయకులు సూరజ్ ఉన్నారు.

## పిల్లలు తప్పిపోకుండా చూడాలి

ఎదులాపురం, జూన్ 19 : నులి పురుగుల నిర్మూలనకు వేసే ఆల్బెండోజోల్ మాత్రలు కచ్చితంగా 1-19 సంవత్సరాల పిల్లలు కచ్చితంగా తీసుకోవాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం 1 గంటలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో అల్బెండోజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఐవో వైసీ శ్రీనివాస్, కార్యాలయ అధికారి బ్రహ్మానంద రెడ్డి,మాస్ మీడియా అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ కాపీ అందజేత

లోకేశ్వరం, జూన్ 19 : లోకేశ్వరంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాద్‌గాం గ్రామంలోని పోచమ్మ టెంపుల్ గోడ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ. 2 లక్షల ప్రొసీడింగ్ కాపీని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ బుధవారం గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లలితా భోజన్న, పీఏసీఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుది జాబితా విడుదల..

ఎదులాపురం, జూన్19 : ఎన్‌హెచ్ఎం పరిధిలో గల 12 విభాగాల్లో పోస్టులకు సంబంధించిన తుది జాబితా విడుదల చేశామని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. టీకా ,కోల్డ్ చైన్ మేనేజర్(1), మెడికల్ ఆఫీసర్(5), మెడికల్ ఆఫీసర్( ఆయుష్)(1), స్టాఫ్‌నర్సు (26), కమ్యూనిటీ నర్సు(1), ఫిజియోథెరపిస్ట్(1), ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏ(ఫిమేల్)(13), డీఈవో కమ్ అకౌంటెంట్(1), డైస్ మేనేజర్(1), మనస్తత్వవేత్త (1), ఫార్మసిస్ట్(3), రేడియోగ్రాఫర్,(1) కు సంబంధించిన తుది జాబితా జిల్లా కార్యాలయం నోటీసు బోర్డు, వైబ్‌సైట్ http://adilabad.telangana.gov.inలో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.

## జాతీయ సికిల్ సెల్ అనిమియా

ఎదులాపురం, జూన్ 19 : సికిల్ సెల్ అనిమియా అనే ఈ వ్యాధిని పూర్తిగా 2047 వరకు నిర్మూలించాలనే లక్ష్యంతో జాతీయ సికిల్ సెల్ అనిమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలం అంకొలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో అంకొలి డాక్టర్ సర్పరాజ్, మాజీ ఎంపీటీసీ రమణ, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగయ్య, ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, సుభాష్, వసంత్, మర్సుకోల లక్ష్మీబాయి కొడప యశోద పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

నేరడిగొండ, జూన్ 19 : గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీడీవో రాజ్‌వీర్ పంచాయతీ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని కుమారి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరితా చంద్రశేఖర్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

అవార్డును అందజేస్తున్న ప్రిన్సిపాల్ స్వామి

ఉట్నూర్, జూన్ 19: ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ ఒప్పంద అధ్యాపకుడిగా పని చేస్తున్న కిషన్‌కు డాక్టరేట్ అవార్డు లభించింది. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని సన్రైజ్ యూనివర్సిటీ నుంచి 'ఆధునిక సమాజంలో ప్రజాస్వామ్యం, దాని పరిణామం యొక్క భావనను అన్వేషించడం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు ఈ అరుదైన గౌరవం లభించింది. దీంతో స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వామి, వైస్‌ప్రిన్సిపాల్ రవికిరణ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదువుకొని దేశంలో ఆదర్శంగా ఉండాలి

సోన్, జూన్ 19 : ఉన్నత చదువులు చదువుకొని దేశంలో ఆదర్శంగా ఉండాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో రూ.13.50 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయి కళాశాలల మాదిరిగానే గురుకులంలో చదివిన విద్యార్థులు మంచి ర్యాంకులు రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అదే విధంగా మాదాపూర్ ఐబీ నుంచి గాంధీనగర్ గ్రామం వరకు రూ. 46కోట్లతో ఈనెల 26వ తేదీన పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సత్యనారాయణగౌడ్, ఎంపీపీ బర్ల మానస, ఎంపీటీసీ మార మల్కవ్వ, నాయకులు గంగన్న, మార గంగారెడ్డి, ఎల్‌చల్ రమేశ్‌రెడ్డి, భూపతిరెడ్డి, గోవర్ధన్, ఉదయ్, డీఈ గంగాధర్‌గౌడ్, జేఈ తుకారాం, పీఆర్ ఏఈ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

నిర్మల్ అర్బన్, జూన్ 19 : నిర్మల్‌లోని ప్రియదర్శిని నగర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సందర్శించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మరుగుదొడ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవగాహన తోనే వ్యాధులు దూరం

ఉట్నూర్, జూన్19: వ్యాధులపై అవగాహన ఉండడం ద్వారా వాటికి దూరంగా ఉండవచ్చని జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని కుమ్రంభీం ప్రాంగణంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ సికిల్‌సెల్ వ్యాధిపై నిర్వహించిన అవగాహన దినోత్సవ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సికిల్‌సెల్ అనిమియా నిర్మూలనకు కృషి చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 14 జిల్లాలో ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏజెన్సీ వైద్యాధికారి మనోహర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరడిగొండ, జూన్ 19 : సికిల్‌సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ రాథోడ్ సజన్ సూచించారు. బుధవారం మండలంలోని బుగ్గారం టీటీడబ్ల్యూఆర్జేసీలో జాతీయ సికిల్‌సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థినులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో హరికుమార్‌గౌడ్, డాక్టర్ సద్దాం, సూపర్‌వైజర్ రాంనరేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్, జూన్ 19 : నార్నూర్, గాదిగూడ, ఝరి దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ తీశారు. సికిల్ సెల్ నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, వైద్యాధికారులు రాంబాబు, సంజీవ్, ప్రవీణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, వైద్య సిబ్బంది, జామ ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్), జూన్ 19: భీంపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సికిల్ సెల్ అనిమియా దినోత్సవాన్ని నిర్వహించారు. భీంపూర్ ఆశ్రమ పాఠశాల అందర్‌బంద్, కరంజి, గోన, అర్లి, గిరిగాం గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం పిల్లలు, పెద్దలకు సికిల్ సెల్ అనిమియా పరీక్షలు నిర్వహించారు. 213 మంది విద్యార్థులకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు గంగాధర్, చంద్రకళ, చంద్ర, ఉపాధ్యాయులు, ప్రయోగశాల నిపుణుడు సంతోష్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ హెచ్‌పీలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

దస్తురాబాద్ : మాట్లాడుతూన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జూపటేల్

దస్తురాబాద్, జూన్ 19 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. దస్తురాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.107.27 లక్షలతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు భూత్కుర్ గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, వైస్ఎంపీపీ భూక్యా రాజునాయక్, ఈఈ శంకరయ్య, ఏఈ లవకుమార్, కాంప్లేక్స్ హెచ్ఎం గంగాధర్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కోట వేణు, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీ జగన్, ఉపాధ్యాయులు, మండలాధ్యక్షుడు మల్